క్లుప్తంగా

అందుబాటులో డ్రమ్‌సీడర్ యంత్రాలు

లింగాల: మండలంలోని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన లింగాల, దత్తారం గ్రామపంచాయతీల్లో డ్రమ్ సీడర్లు అద్దెకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు రోజు వారి అద్దె రూ.250లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆధునిక పద్ధతిలో డ్రమ్‌సీడర్ యంత్రం ద్వారా వరి నారుమళ్లలో విత్తనాలు వేయడం సులభతరమన్నారు. డ్రమ్ సీడర్ యంత్రం కావాల్సిన రైతులు పంచాయతీ కార్యదర్శిని లేదా ఏఈఓలను సంప్రదించాలని సూచించారు.

స్వీపర్లకు ఆర్థిక సాయం

నాగర్‌కర్నూల్ రూరల్: న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 27 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న స్వీపర్లకు తెలంగాణ జనసమితి పార్టీ నాయకులు శ్యాంప్రసాద్ శిబిరాన్ని సందర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. జన సమితి సభ్యులు, స్వీపర్లు పాల్గొన్నారు.

అండగా ఉంటా..

బిజినేపల్లి: ప్రమాదవశాత్తు వాగులో పడి మృతిచెందిన మాన్‌సింగ్ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్సీ తనయుడు కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లట్టుపల్లికి చెందిన మాన్‌సింగ్ కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

స్థానికులకే టికెట్లు ఇవ్వాలి

అచ్చంపేట రూరల్: నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే స్థానిక అభ్యర్థులకే ఆయా పార్టీలు టికెట్లు ఇవ్వాలని దళిత సంఘం నాయకులు విజయ్‌కుమార్, రవికుమార్ కోరారు. శనివారం హైదరాబాద్‌లోని ఆయా పార్టీల రాష్ట్ర అధ్యక్షులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. తమ నియోజకవర్గాన్ని తామే పాలించుకుంటామన్నారు. స్థానికులకే టికెట్లు కేటాయించాలని కోరారు. ఖదీర్ పాల్గొన్నారు.

నష్టపోయిన వారిని ఆదుకోవాలి

కల్వకుర్తి రూరల్: ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు కూలిపోయిన వారితో పాటు పంట నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి కోఆర్డినేటర్ యాదిలాల్ కోరారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇళ్లు కూలిపోయిన కుటుంబాలకు డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మల్లయ్య, భాస్కర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

అచ్చంపేట రూరల్: ప్రకృతి ప్రేమికుడు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆర్టీసీ రిటైర్డ్ ఏడీసీ కుర్వ సాయిబాబుకు డాక్టరేట్ రావడంపై శనివారం పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయ ప్రాంగణంలో నిత్యయోగా సాధన సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆర్టీసీలో 35ఏళ్ల పాటు సేవలందిస్తూ ఆర్టీసీ బస్టాండు ఆవరణలో పచ్చదనం ఏర్పడేలా కృషి చేశారన్నారు. రామస్వామి, వేణుగోపాల్, జగదీష్, శ్రీనివాస్‌గౌడ్, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఉద్యోగుల బైక్ ర్యాలీ




అచ్చంపేట రూరల్: అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా శనివారం అచ్చంపేటలో అటవీశాఖ ఉద్యోగులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అటవీశాఖ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి వెంట అడవులను రక్షించుకుందామంటూ నినాదాలు చేసుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అటవీశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా లక్ష్మయ్య

తాడూరు: మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని తిరుమలాపూర్‌కి చెందిన లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి పర్వతాలు మాట్లాడారు. కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. నూతనంగా ఎంపికైన కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మయ్యకు నియామక పత్రం అందజేశారు.

కుటుంబ పాలనకు అంతం పలకాలి



బిజినేపల్లి: అందరి తెలంగాణగా మార్చడానికి రాష్ట్రంలో కుటుంబ పాలనను అంతం చేయాలని బీఎస్పీ నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జ్ అంతటి నాగన్న పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మంగనూర్‌కి చెందిన పోలింగ్ బూత్‌లకు కమిటీలను ఏర్పాటు చేశారు. బీఎస్పీ నాయకులు రాంచందర్, పానుగంటి రాంచందర్, శివకుమార్, ఉమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా మొహర్రం



అమ్రాబాద్‌లో..



గౌరారంలో పీర్లకు మొక్కులు తీర్చుకుంటున్న ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న



అచ్చంపేటలో బాటసారులకు పానకం పంపిణీ చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గంలోని గ్రామాల్లో శనివారం మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీర్లను ఎత్తుకుని ఊరేగింపు నిర్వహించారు. పీర్లను స్థానికులు దర్శించుకున్నారు. ఊరేగింపులో స్థానిక ప్రజలతో పాటు, నాయకులు పాల్గొన్నారు. పురుషులు అలాయ్ దూకుతూ.. మహిళలు బొడ్డెమ్మలు వేస్తూ.. ఊరేగింపులో పాల్గొన్నారు. ముస్లింలు రహదారి వెంట బెల్లం పానకాన్ని భక్తులకు అందించారు. ముందుగా పీర్లు అలాయ్‌బలాయ్ తీసుకున్నాయి. అక్కడి నుంచి పీర్లను బావికి తీసుకెళ్లి స్నానమాచరించి, వేడుకలకు ముగింపు పలికారు.

- కులమతాలకు అతీతం మొహర్రం అని ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న అన్నారు. ఆయన తెలకపల్లి మండలం గౌరారంలో శుక్రవారం రాత్రి మొహర్రం సంబరాల్లో పాల్గొని పీర్లకు దట్టీలు కట్టారు. అనంతరం అలాయ్ చుట్టూ దూల ఆడారు. శనివారం ఉదయం పీర్లకు, కుడుకలు, బెల్లంతో ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు.
- పెద్దకొత్తపల్లి మండలం చంద్రబండ తండాలో పీర్ల చావిడి నిర్మాణానికి సర్పంచ్ రాంలాల్ రూ.3 లక్షలతో భూమిని కొనుగోలు చేశారు. పీర్ల చావిడి నిర్మాణానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నిధులు మంజూరు చేయిస్తామన్నారు.

– 'సాక్షి' నెట్‌వర్క్



ఉప్పునుంతల మండలం పెద్దాపూర్‌లో..



జూపల్లిలో..



మంచాలకట్టలో..



మహదేవ్‌పూర్ పీర్ల పండుగ జాతరలో వెలిసిన దుకాణాలు



మన్ననూర్‌లో ..



కల్వకుర్తిలో భక్తులకు అన్నదానం



లింగాల మండలం కొత్తకుంటపల్లిలో పీర్ల ఊరేగింపు



ఉప్పునుంతలలో..



చంద్రబండ తండాలో మొక్కులు తీర్చుకుంటున్న రాంలాల్



మంతటిలో..



తాడూరులో



కుడికిల్లలో ఊరేగుతున్న పీర్లు

వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్

వెల్దండ: మండల పరిధిలోని కొట్రగేట్ వద్ద హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై శనివారం ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడారు. వాహనదారులందరూ రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. అతివేగంగా వాహనాలు నడపడంతో ప్రమాదాలకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. వేగపరిమితికి మించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వెల్దండ: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నారాయణపూర్, గాన్‌గట్టుతండా, భర్కత్‌పల్లి, చెర్కూర్ గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచారి అయా గ్రామాల్లో ఇంటింట తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.



పథకాలను మహిళలకు వివరిస్తున్న ఆచారి

యెన్నం శేఖర్‌రెడ్డి, చక్రవర్తిగౌడ్, జంగయ్యయాదవ్, రామస్వామి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గౌడ సంఘం కమిటీ ఎన్నిక



నూతన కమిటీని సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

కల్వకుర్తి రూరల్: గౌడ సంఘం మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా దామోదర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సురేష్‌గౌడ్, యువజన విభాగం మండల శాఖ అధ్యక్షుడిగా పలుస నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌గౌడ్, యువత నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్‌గా రవిగౌడ్, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడిగా అనిల్‌గౌడ్, నరేష్‌గౌడ్, కోశాధికారిగా జంగయ్య గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు. నూతన కమిటీని గౌడ సంఘం నియోజకవర్గ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పదవులు దక్కించుకున్న నాయకులు మాట్లాడారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

కొట్రలో కమిటీ ఎన్నిక

వెల్దండ: మండల పరిధిలోని కొట్రలో శనివారం గౌడ సంఘం మండల వర్కింగ్ ప్రసిడెంట్ నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అల్లాజీగౌడ్, ప్రధాన కార్యదర్శిగా అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా నిరంజన్‌గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు.

ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయాలి

మన్ననూర్: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే వారి కోసం ఆర్టీసీ సంస్థ ప్రవేశపెట్టిన టీ9 బస్సు టికెట్‌ను ప్రయాణికులు ఎంతగానో ఆదరిస్తున్నారని అచ్చంపేట డీఎం రాజశేఖర్ అన్నారు. శనివారం అమ్రాబాద్, లింగాల్, నాగర్‌కర్నూల్ తదితర రూట్‌లో ఆయన బస్సు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయా బస్సుల్లో విధులు నిర్వహిస్తున్న కండక్టర్లు టీ9 రూ.(30), రూ.50 టికెట్‌తో ఆదా అవుతున్న డబ్బులు, సుఖ, క్షేమమైన ప్రయాణం గురించి ప్రయాణికులకు వివరిస్తుండటాన్ని గమనించిన ఆయన సిబ్బందిని ప్రశంసించారు.



ప్రయాణికుడికి టీ9 టికెట్ ఇస్తున్న అచ్చంపేట డిపో మహిళా కండక్టర్

బైక్ చోరీపై ఫిర్యాదు

వెల్దండ: మండల పరిధిలోని పెద్దాపూర్ శివారులో నిలిపిన బైక్ చోరీకి గురైందని బాధితుడు రాచాలపల్లి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన వెంకటయ్య ఈ నెల 3న పని నిమిత్తం ఆమనగల్లు పట్టణానికి వెళ్లి తిరిగి కల్వకుర్తికి వస్తున్నాడు. మార్గమధ్యలో పెద్దాపూర్ శివారులోకి వచ్చే సరికి కడుపులో నొప్పిగా ఉండటంతో రోడ్డు పక్కన చెట్టు కింద ఉదయం 10 గంటలకు బైక్ నిలిపి అక్కడే పడుకున్నాడు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో నిద్రలేచి చూసేసరికి బైక్ కనిపించలేదు. చుట్టు పక్కల గ్రామాల్లో వెతికినా.. బైక్ ఆచూకీ లభించకపోవడంతో శనివారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ఆపదలో కుటుంబానికి ఆసరా

కల్వకుర్తి రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అశోక్ గౌడ్ కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ ఆసరాగా నిలబడింది. శనివారం మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి రూ.10 వేలను అశోక్‌గౌడ్ కుటుంబానికి అందించారు.

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం



కోడేరు: మండల కేంద్రానికి చెందిన వట్టెల బాలపీరు రెండు నెలల కిందట గుండెపోటుతో మృతి చెందడంతో 2009–10 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు కుటుంబాన్ని పరామర్శించి రూ.77 వేల ఆర్థికసాయాన్ని భార్య కల్పనకు అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సాయిబాబు, కాశీయాదవ్, సురేష్, రవి, మల్లేష్, రవీందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..

చారకొండ: మండలంలోని జూపల్లికి చెందిన శ్రీను(45) శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ తనయుడు, రైతు సమితి అధ్యక్షుడు జూపల్లి వెంకటయ్య యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ

కొల్లాపూర్: పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి శనివారం పర్యటించారు. ఇటీవల వార్డుల వారీగా అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు కావడంతో ఆయా పనులకు ఆమె భూమి పూజ చేశారు. 10, 17 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలు ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని వివరించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ రాజయ్య, ఏఈ విద్యాసాగర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, నరేందర్‌రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



వార్డుల పర్యటనలో మున్సిపల్ చైర్‌పర్సన్

ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి



మట్లాడుతున్న భీమ్‌దాస్ నాయక్

చారకొండ: రాష్ట్రంలో లంబాడీలను గిరిజన జాబితా నుంచి తొలగించాలని ఆందోళన చేపడుతామని ఎంపీ సోయం బాబురావు పేర్కొనడం దారుణమని, ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని గిరిజన జిల్లా నాయకులు కేతావత్ భీమ్‌దాస్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సారంబండ తండాలో ఎంపీ బాబురావుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసమే ఇటువంటి వ్యాఖ్యలు చేశారని అన్నారు. రమేష్ నాయక్, మోతిలాల్ నాయక్, పుణ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన



తెలకపల్లిలో మిరపకాయలు తింటూ నిరసన తెలుపుతున్న కార్మికులు



పెంట్లవెల్లిలో మాట్లాడుతున్న ఈశ్వర్



పెద్దకొత్తపల్లిలో చిలుక జోష్యం చెప్పించుకుంటూ నిరసన

కల్వకుర్తి రూరల్: డిమాండ్ల సాధన కోసం 24 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలని కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

పెంట్లవెల్లి/ పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు 24వ రోజు సమ్మెలో చిలక జోష్యం చెప్పించుకుంటూ నిరసన తెలిపారు.

తెలకపల్లి: ప్రభుత్వ తీరుకు నిరసనగా పచ్చి మిరపకాయలు తింటూ నిరసన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక



నియామక పత్రాలు అందజేస్తున్న నాగం శశీధర్‌రెడ్డి, జగన్



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

కందనూలు: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్, నియోజకవర్గ, మండలాల కార్యవర్గం బాధ్యులను శనివారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శశిధర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు బాల గౌడ్, డీసీసీ జనరల్ సెక్రెటరీ అర్థం రవి, జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ప్రసిడెంట్ మల్లేపల్లి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కుసునూరు సుధాకర్‌తో పాటు, తిమ్మాజీపేట మండల ఎస్సీ సెల్ ప్రసిడెంట్‌గా మోహన్ కుమార్, తాడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బోనాసి లక్ష్మయ్య, తెలకపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నడిగడ్డ జంగయ్య, బిజినేపల్లి మండల్ ఎస్సీ సెల్ ప్రసిడెంట్‌గా వెలుగొండ పరశురాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నూతన ఎస్సీ సెల్ మండలాల అధ్యక్షులు మాట్లాడారు. బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు..

కోడేరు: మండల కేంద్రానికి చెందిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రధాన అనుచరుడు నడింపల్లి మహేష్‌రెడ్డి, ఎన్వీ ఫౌండేషన్ చైర్మన్ నక్కవేణుగోపాల్ యాదవ్, బావాయిపల్లికి చెందిన వార్డు సభ్యులు కుర్మయ్య, నిరంజన్, శేఖర్‌గౌడ్, శంకర్, ప్రణీత్‌రెడ్డి తదితరులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రంగినేని అభిలాష్‌రావు, కొత్త రాంమోహన్ రావు, చలపతిరావు, బ్రహ్మం, సతీష్, తదితరులు పాల్గొన్నారు.